

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



# జగనన్న వసతి దీవెన

## డిగ్రీ విద్యార్థులకు వసతి దీవెన పథకం ద్వారా మీరు కోరితే నగదు బదులు ల్యాప్ టాప్



"జగనన్న వసతి దీవెన మరియు విద్య దీవెన" పథకం ద్వారా ఆర్థిక సహాయం అందుకున్న ప్రతి తల్లికి నా హృదయ పూర్వక నమస్కారాలు మరియు అభినందనలు. ఉన్నత చదువులు చదువుతున్న మీ పిల్లలకు నా శుభాభినందనలు, ఆశీస్సులు

ఈ రాష్ట్రంలో ఉన్నత చదువులు తమకు నచ్చిన కళాశాలలో చదువుకోవాలంటే పేదరికం అడ్డం కాకూడదని, దేశంలో ఎక్కడా, ఎప్పుడు లేనటువంటి విధంగా ఆ భారాన్ని సంపూర్ణంగా ఈ ప్రభుత్వం తీసుకుంది. ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా కళాశాల ఫీజులు ఎంతయినా కూడా అంత మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్న మాటకు కట్టుబడి గత ఏడాది పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయటం జరిగింది. ఇదే కాకుండా జగనన్న వసతి దీవెన పథకం కింద ప్రతి పేద విద్యార్థికి సంవత్సరానికి రూ. 20,000/- వారి అమ్మ ఖాతాల్లోకి నేరుగా పంపించే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టాం.

అయితే, కోవిడ్ మహమ్మారి సమయంలో కళాశాలలన్నీ ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్న సమయంలో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్, ల్యాప్ టాప్ లేని కారణంగా ఇబ్బంది పడటం గమనించారు. ఈ పరిస్థితి మారాలని విద్యార్థులు కంప్యూటర్ వాడకానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో వచ్చే ఏడాది నుండి డిగ్రీ చదువున్న విద్యార్థులకు మీరు కోరుకుంటే వసతి దీవెన నగదు బదులు ల్యాప్‌టాప్ ఇవ్వాలని నిర్ణయించాం. దీనితో పాటు గ్రామ గ్రామానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించబోతున్నాం. మరో మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకి ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తాం.

పదేళ్ళ తరువాత ప్రపంచం మరింత ముందుకు పోనున్నది. మారబోయే ప్రపంచంలో మన యువత వెనుకబడకూడదనే బాధ్యతతో మీ పిల్లలకు అన్నయ్యగా మీకు ఈ సూచన చేస్తున్నాను. ఇందుకుగాను రెండు రకాల ల్యాప్‌టాప్‌లను పిల్లలకు అందుబాటులో ఉంచదలిచాం.

మొదటి రకం-ల్యాప్‌టాప్ కాన్ఫిగరేషన్

1) ప్రాసెసర్ : ఇంటెల్ పెంటియం అండ్ అథలోన్ (3000 సిరీస్) లేదా సమానమైన ప్రాసెసర్, 2) 4 జిబి డిడిఆర్ రామ్, 3) 500 జిబి హార్డ్‌డ్రైవ్, 4) 14 ఇంచుల తెర, 5) వైఫై మరియు బ్లూటూత్ సదుపాయం, 6) వెబ్‌క్యామ్, 7) విండోస్ 10, 8) ఆఫీస్ 365, 9) 3 సంవత్సరాల వారెంటీ, 10) 3 యాంటీ వైరస్, 11) క్యారీబ్యాగ్.

ఈ లాప్‌టాప్‌తో ఆన్‌లైన్ పాఠాలు వినొచ్చు, వీడియోలు చూసుకోవచ్చు, ఈ బుక్స్ చదువుకోవచ్చు, ఇంటర్నెట్, ఈ మెయిల్ వినియోగించవచ్చు. ఇది బి.ఏ., బీ.కాం విద్యార్థులకు సూచించదగినది. ఎమ్మెస్ ఆఫీస్ వర్డ్ ఎక్సెల్, పవర్ పాయింట్ ప్రజంటేషన్, టాలీ వంటి వాటితో ప్రాజెక్టు పనులు చేయవచ్చు.

రెండవ రకం-ల్యాప్‌టాప్ కాన్ఫిగరేషన్

1) ప్రాసెసర్ : ఇంటెల్ కోర్ ఐ3 AMD రైజెన్ (3250) లేదా సమానమైన ప్రాసెసర్, 2) 8 జిబి డిడిఆర్ రామ్, 3) 500 జిబి హార్డ్‌డ్రైవ్, 4) 14 ఇంచుల తెర, 5) వైఫై మరియు బ్లూటూత్ సదుపాయం, 6) వెబ్‌క్యామ్, 7) విండోస్ 10, 8) ఆఫీస్ 365, 9) 3 సంవత్సరాల వారెంటీ, 10) 3 యాంటీ వైరస్, 11) క్యారీబ్యాగ్.

ఈ లాప్‌టాప్‌తో పైన చెప్పినవే కాకుండా ఇంజనీరింగ్, ఫార్మసీ, సైన్స్ కోర్సుల వారు వాడే సిమ్యులేషన్, డిజైన్ మరియు ఎనాలసిస్ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులు కూడా చేయవచ్చు.

ఎక్కువ సంఖ్యలో లాప్‌టాప్స్ కొనుగోలు చేస్తున్నందున మార్కెట్‌లో దాదాపు 25 నుండి 50 వేల రూపాయలున్న బ్రాండెడ్ లాప్‌టాప్స్ తక్కువ ధరకే అందుబాటులోకి వస్తాయి. లాప్‌టాప్స్ కొనుగోలు ప్రక్రియ టెండరింగ్ ద్వారా చేసిన తరువాత వాటి విలువను నిర్ధారించడం జరుగుతుంది.

కాబట్టి మీ పిల్లలకు జగనన్న వసతి దీవెన పథకంలో నగదు బదులు ల్యాప్‌టాప్ కోరుకున్నట్లయితే మీ అంగీకారాన్ని ప్రిన్సిపాల్ ద్వారా తెలియజేయవలసినదిగా కోరుచున్నాను. ఈ క్రింది మూడింటిలో ఏదేని ఒక దాన్ని ఎంచుకోగలరు.

✂ - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

................................ కళాశాల ................................ కోర్స్ I / II / III / IV సంవత్సరం చదువుతున్న చి. ................................
యొక్క తల్లి శ్రీమతి ................................ అయిన నేను ప్రభుత్వం వారు జగన్ అన్న వసతి దీవెన పథకం ద్వారా అందిస్తున్న నగదు బదులు లాప్‌టాప్ "మొదటి రకం" సుమారు రూ. 15-18 వేలు / "రెండవ రకం" సుమారు రూ. 20-25 వేలు తీసుకోవడానికి అంగీకారం తెలియజేస్తున్నాను.

గమనిక : ఏదో ఒక లాప్ టాప్‌ని ఎంచుకోగలరు. విద్యార్థి సంతకం

తల్లి సంతకం

................................ కళాశాల ................................ కోర్స్ ................................ సంవత్సరం చదువుతున్న చి. ................................
యొక్క తల్లి శ్రీమతి ................................ అయిన నేను జగనన్న వసతి దీవెన పథకం వర్తించని కారణంగా, నా స్వంత డబ్బులతో లాప్‌టాప్ "మొదటి రకం" సుమారు రూ. 15-18 వేలు / "రెండవ రకం" సుమారు రూ. 20-25 వేలు తీసుకోవడానికి అంగీకారం తెలియజేస్తున్నాను.

గమనిక : ఏదో ఒక లాప్ టాప్‌ని ఎంచుకోగలరు. విద్యార్థి సంతకం

తల్లి సంతకం

................................ కళాశాల ................................ కోర్స్ ................................ సంవత్సరం చదువుతున్న చి. ................................ యొక్క తల్లి
శ్రీమతి ................................ అయిన నేను ప్రభుత్వం వారు జగన్ అన్న వసతి దీవెన పథకం ద్వారా అందిస్తున్న నగదు తీసుకోవడానికి అంగీకారం తెలియజేస్తున్నాను.

విద్యార్థి సంతకం

తల్లి సంతకం

మీ...

**వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

Scanned with CamScanner